


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు
నంద్యాల

ఆదివారం | 06 జూలై 2025

పేజీలు 8





కీ॥శే॥ కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి గారు

# అభివృద్ధి పథంలో డోన నియోజకవర్గం

మంచి మనసున్న మారాజు...ప్రజా శ్రేయోభిలాషి....నిత్య కృషివలుడు...సుదీర్ఘ ప్రజా జీవితంలో
రాజకీయ దార్శకుడిగా...ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మన ప్రియతమ నాయకుడు,
మా పెద్దాయన గౌరవనీయులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి గారు శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేసి ఏడాది కాలం పూర్తి చేసుకున్న శుభవేళ ఇవే మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

## ఎమ్మెల్యే గారు ఏడాది కాలంలో డోన్ నియోజకవర్గం అభివృద్ధికి తీసుకొచ్చిన అభివృద్ధి ఫలాలు..

- ★ డోన్ మున్సిపాలిటీ : రూ.9కోట్లు
- ★ డోన్ నగరవనం : రూ.2కోట్లు
- ★ బేతంచెర్ల మున్సిపాలిటీ : రూ.30కోట్లు
- ★ డోన్ నియోజకవర్గ సిసిరోడ్లు : రూ.10.1కోట్లు
- ★ గోకులం షెడ్లు : రూ.2.23కోట్లు
- ★ బోర్‌వెల్స్ : రూ.55లక్షలు
- ★ సిఎం రిలీఫ్ ఫండ్ : రూ.2కోట్లు

డోన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న
మా పెద్దాయన శాసనసభ్యులు గౌ॥శ్రీ కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు. ఇలాంటి అభివృద్ది కార్యక్రమాలు
మరెన్నో తీసుకురావాలని మనసారా కోరుకుంటూ...



శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి గారు,
ఎమ్మెల్యే డోన్ నియోజకవర్గ



శ్రీమతి కోట్ల సుజాతమ్మ గారు
మాజీ ఎమ్మెల్యే, డోన్.



శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి గారు
తెలుగుదేశం పార్టీ యువనేత,
డోన్ నియోజకవర్గం.

తెలుగుదేశం
పార్టీ నాయకులు, కార్యకర్తలు,
డోన్ నియోజకవర్గం.










# పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయం

■ స్వర్ణాంధ్ర విజన్ సమర్థవంతంగా అమలు చేయాలి : మంత్రి టీజీ భరత్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ ఉద్యోగులతో కలిసి 2047కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన స్వర్ణాంధ్ర పి4 (పబ్లిక్, ప్రైవేటు పీపుల్స్ పార్ట్‌నర్ షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. మార్గదర్శి, బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2029నాటికి నియోజకవర్గంలో వందశాతం అర్హులందరికి ఇళ్లు తప్పనిసరిగా ఉండాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలన్నారు.

మిగతా 7లో

## రాష్ట్రంలోనే బనగానపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం

- మంత్రి బిసి పుట్టినరోజు సందర్భంగా బి.సి ఇందిరమ్మ తన సొంత నిధులతో రూ.30లక్షలు విలువ చేసే మొక్కలు,కుండీల అందజేత
- హరిత బనగానపల్లెకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి బనగానపల్లెను పచ్చదనంగా తీర్చిదిద్దుదాం : జిల్లా కలెక్టర్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్

బనగానపల్లెమేజర్,న్యూస్ : రాష్ట్రంలోనే బనగానపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారంనాడు మొక్కలు నాటే బృహత్తరమైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. తన క్యాంపు కార్యాలయం నుండి వేల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, అభిమానులు, కార్యకర్తలతో పెట్రోల్ బంక్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి, రోడ్డు డివైడర్లకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

మిగతా 7లో

## పొంగిపొర్లుతున్న తుంగభద్ర

### నీటితో కళకళలాడుతున్న ఆర్డియస్

**కోసిగి మేజర్ న్యూస్:** హొస్పేట్ డ్యాం నుండి దిగువ ప్రాంతాలకు తుంగభద్రనదిలోకి గేట్లు ఎత్తడంతో తుంగభద్రనది పొంగిపొర్లుతుంది. శనివారం తెల్లవారుజామున ఆర్డియస్ ఆనకట్టవద్ద పెద్దఎత్తున నీరు పొంగిపొర్లుతుంది. దీనితో తుంగభద్రనదికి జలకళ సంతరించుకుంది. దీనితో రైతులు హర్షం వ్యక్తంచేశారు. త్వరలో పంటలను సాగుచేసుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నట్లు రైతులు ఆనందం వ్యక్తంచేశారు.



## సంపద సృష్టితో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి

- వైసీపీ ప్రభుత్వం రాజధాని,పోలవరాన్ని వదిలేశారు..
- నాలుగో రోజు ఇంటింటికి మంత్రి ఫరూక్,ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గత ఐదేళ్ళ వైసీపీ పాటనలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు విమర్శించారు. ఈసందర్భంగా నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, నరసానాయుడు కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. స్వయంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో నమోదు చేయడం జరిగింది. అధికారులకు కూడా సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

మిగతా 7లో



ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి, మంత్రి ఫరూక్, ఆలం నరసానాయుడు

## తెదేపాను వీడిన మాజీ కౌన్సిలర్లు..!

- పాత నీరు పోతే కొత్త నీరు వస్తుందన్న ధోరణి
- సీనియర్ నాయకులకు చెక్ పెడుతున్నారా ?
- పార్టీని వీడుతున్న పట్టించుకోని ప్రతినిధి





**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరులో అధికార తెలుగుదేశం పార్టీకి ఏమయ్యింది.. పార్టీ అధికారంలో ఇంకా నాలుగేళ్లు ఉంటుంది అని తెలిసి కూడా అధికారాన్ని అనుభవించకుండా సీనియర్ నాయకులంతా పార్టీకి దూరమవుతున్నారు.

మిగతా 7లో

## వైద్య సమస్యలు తీర్చిన ప్రభుత్వం



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని వైద్యుల సర్టిఫికేట్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ ఇతర సేవల కొరకు జిల్లాలోని రిజిస్ట్రేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేసి వైద్యుల రిజిస్ట్రేషన్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం ఉదయం మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్‌లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసి వైద్యుల సర్టిఫికేట్ల రిజిస్ట్రేషన్ యూనిట్‌ను టీజీ భరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు అనునిత్యం ప్రజలకు మంచి చేయాలని, నూతనంగా ఆలోచించే విజన్ కలవారన్నారు. అందులో భాగంగానే ప్రజలకు 500సర్వీసులతో వాట్సప్, గవర్నెన్స్‌ను అభివృద్ధి చేశారన్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు వారి సర్టిఫికేట్ల రిజిస్ట్రేషన్, రీ రిజిస్ట్రేషన్, ఇతర సేవలను ఏ జిల్లా వారికి ఆ జిల్లాలో చేయించే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో వైద్య సమస్యల పరిష్కారం కొరకు విజయవాడకు వెళ్లడం సంబంధిత ఏదైన ధృవపత్రం తక్కువైతే తిరిగి వెనక్కి రావడం చాలా శ్రమ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక డాక్టర్లు తమ విలువైన సమయాన్ని వృధా చేయడం మంచిది కాదని, 60సం॥లు పైబడిన వైద్యులకు మరింత బాధాకరంగా మారడంతో వైద్యుల సేవల కొరకు వారి సమయాన్ని వృధా చేయకూడదని ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఏపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదుపాయం డెంటల్ వైద్యులకు కూడా వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలని చైర్మన్ డా. శ్రీహరిరావు మంత్రిని కోరారు. చైర్మన్ దగ్గుమాటి శ్రీహరిరావు మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రతి శని, ఆదివారాలు చేపడతామన్నారు.

మిగతా 7లో

## "హంస"నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం




**ఎమ్మిగనూరు , మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఏపీ హంస (అర్బన్ మెడికల్,హెల్త్ అసోసియేషన్) ఎమ్మిగనూరు తాలూకా కార్యవర్గ సమావేశం స్థానిక శిల్ప కాలనీ యూపీఎస్సీ ప్రాంగణం నందు శనివారం జరిగింది. ముఖ్యంగా తాలూకా అధ్యక్షులు డి జగదీష్ బదిలీ మీద గవర్న మెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూలుకు వెళ్లి నందన వారికి సన్మానిస్తూ బదిలీపై వెళ్లడంతో ఖాళీగా ఏర్పడిన తాలూకా ప్రెసిడెంట్ పోస్ట్ కు నాగన్న గౌడ్ , ఈ ఎన్నికతో ఖాళీ ఏర్పడిన ట్రెజరర్ పోస్టుకు శిరాజున్నిసా బేగం ను ఎన్నుకోవడం జరిగింది. హెల్త్ , మెడికల్ సిబ్బంది కి అన్నివేళలా సహకరిస్తాం అని నూతన కార్యవర్గం పేర్కొంది.వారి సమస్యలు తీర్చడానికి హంస ముందుండి పోరాటం చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రఘు బాబు , జిల్లా కార్యదర్శి సయ్యద్ షఫీ , జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ త్యాగరాజు , జిల్లా ప్రచా ర కార్యదర్శి నాగన్న , ఆదోని తాలూకా అధ్యక్షులు బాబు రాజుగారు కార్యదర్శి శ్రీరాములు, అసోసియేట్ ప్రెసిడెంట్ కరుణాకర్, ఆలూరు తాలూకా కార్యదర్శి ఉమాపతి ఆలూరు తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ చంద్రమోహన్ ఎమ్మిగనూరు తాలూకా సెక్రెటరీ రఫిక్ అలీ , బలరామయ్య , విజయ మోహన్ , శ్రీధర్ , రత్నమయ్య శెట్టి , వేణుగోపాల్ , శ్రీ ఆనంద్ రాజు, తాలూకా కార్యవర్గ సభ్యులు, హంస సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పథకాలు వచ్చాయా–ప్రభుత్వ పాలన బాగుందా..

- సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- పరిశ్రమ, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖామంత్రి టి.జి.భరత్



**కోసిగి మేజర్ న్యూస్:** అమ్మా.. అక్కా.. పెద్దాయనా.. అవ్వ...అన్నా.. అంటూ ప్రభుత్వ పథకాలు మీ ఇంటికి వస్తున్నాయా.. ప్రభుత్వ పరిపాలన బాగుందా.. అంటూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ ఇంటింటికి తిరగడం జరిగింది. శనివారం కోల్‌మాన్‌పేట గ్రామంలో మంత్రాలయం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం చేసిన పలు పథకాలపై ప్రజలకు వివరించారు. అలాగే తల్లికి వందనం అమలుచేయడం జరిగిందని వైకాపా పాలనలో కేవలం ఒక్కబిడ్డకే తల్లికి వందనం ఇవ్వడం జరగుతుండేదని.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎంతమంది చదవితే అంతమంది పిల్లలకు తల్లికి వందనం వేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ, 18సంవత్సరాలు దాటిని ఆడబిడ్డలకు 1800/–, మహిళలకు ఉచితబస్సు వంటి పథకాలు అమలు చేస్తామని హామీఇచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామకృష్ణరెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, గుడిసె కృష్ణమ్మ, అయ్యన్న, వక్రాణి వెంకటేశులు, జక్కనిగేని వెంకటేశులు, హొళగుంద కోసిగయ్య, జ్ఞానేష్, వీరారెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నాం

- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే



అవ్వతో సుపరిపాలన గురించి ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే గిత్త

జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తు ముందుకు వెళ్తున్నామని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన గ్రామానికి చేరుకోగానే అధికారులు ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, గ్రామ టీడీపీ నాయకులు రవికాంత్‌లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి లబ్ధిదారులను కలుస్తూ వారికి కరపత్రాలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వివరించారు. అలాగే గ్రామంలో ప్రజలు ఏదైన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ, మెగా డీఎస్సీ, పలు రకాల పింఛన్ దారులకు పింఛన్లు అందిస్తూ 80 శాతం వరకు ఇచ్చిన హామీలను పూర్తి చేశామని ఆయన అన్నారు. అలాగే మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహిస్తూ ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో 200కుపైగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీర్చే ఆపన్న హస్తానికి శ్రీకారం చుట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, సుపరిపాలనలో భాగంగా పాఠశాలను సందర్శించి మంచి భోజనాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి గిరీశ్వర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, జంగాల పెద్దన్న, కృష్ణారెడ్డి, లక్ష్మన్న గౌడ్, అడ్డాకుల ప్రసాద్, చక్రవర్తి, రావూఫ్, హుసేనయ్య, మల్లయ్య, ఆయా శాఖల అధికారులు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి, ఏపీఎం అంబమ్మ, ఏపీవో రేష్మ, ఏఈలు నాగేంద్రబాబు, బషీర్, ఎంఈవో చిన్న మద్దిలేటి, వెటర్నటీ ఏడీ రామాంజినాయక్, ఏవో కృష్ణారెడ్డి, పశువైద్యాధికారి శ్రావణ్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ నిర్మల, మండల నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## అభివృద్ధి..సంక్షేమానికి చిరునామా..కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బుడ్డా

- ముష్టపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా
- సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు వచ్చా



ముష్టపల్లెలో ఎమ్మెల్యే బుడ్డాకు హారతులిస్తు స్వాగతం పలుకుతున్న మహిళలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేస్తు చిరునామాగా నిలిచిందని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముష్టపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు పూల మాలలు, పుష్పగుచ్చాలు, మహిళలు హారతులతో అప్యాయంగా ఆహ్వానిస్తు స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృద్ధిపై ప్రజలకు ఎమ్మెల్యే బుడ్డా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎంతోనమ్మకంతో ఓటేసి కూటమి ప్రభుత్వానికి పట్టం కడితే రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తు వస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి అంటే ఇదేరా అనేలా రాష్ట్రంలో అభివృద్ధి చేశామని, నియోజకవర్గంలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసి సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిరునామగా నిలిచిందని అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తు సంక్షేమం, అభివృద్ధిని అజెండాగా చేసుకోని రాష్ట్రంలో సుపరిపాలనతో ఏడాది పూర్తి చేసుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి అందేలా చేస్తు నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అమలు

– ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుదేనని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తడకనపల్లె గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా పెద్దస్వామి పీర్ల ఉత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది ప్రగతిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు అందచేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులై ఉండి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండ ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంక్షేమ పథకాలు అందచేస్తామన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

– కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు అన్నారు. ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న ఆయా పోలీస్ స్టేషన్లలో జిల్లా పోలీస్ అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్‌లు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకూడదన్నారు. డ్రంక్అండ్‌డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు ప్రాముఖ్యతలపై ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గత 6నెలల కాలంలో రోడ్డు ప్రమాదాల కేసులు మొత్తం 402నమోదైనట్లు తెలిపారు.

## కర్నూలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా లక్ష్మీ నరసింహ యాదవ్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా జె లక్ష్మి నరసింహ యాదవ్‌ను అధిష్టానం నియమించింది. ప్రస్తుతం లక్ష్మి నరసింహ యాదవ్ నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా, ఏఐసిసి మెంబర్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా నియామకమైన లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ఏఐసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కోఆర్డినేటర్లను కలుపుకుని సమావేశాలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# నంద్యాల సర్వజన ఆసుపత్రికి ఆల్ట్రాటెక్ వైద్య పరికరాల వితరణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :అల్ట్రాటెక్ సిమెంటు సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పలు రకాల వైద్య పరికరాలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సుమారు రూ.12లక్షలు విలువైన వైద్య పరికరాలను కలెక్టర్ సమక్షంలో సర్వజన ఆసుపత్రి వైద్యాధికారులకు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందజేయడం సంతోషకరమన్నారు. ఇందులో ఒక ఈసీజీ మెషిన్, 2డెఫ్రిబిలేటర్స్, 1 సెక్షన్ అప్పారేటస్, 2 వైన్ ఫైండర్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరికరాల ద్వారా జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా సేవలు అందజేసే అవకాశం ఏర్పడిందన్నారు. అల్ట్రాటెక్ సంస్థ వారిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్



ఆల్ట్రాటెక్ సంస్థ వైద్య పరికరాల వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

అల్ట్రాటెక్ సంస్థ ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, యూనిట్ హెడ్ సాజేంద్ర కుమార్, సీఎస్ఆర్ అడ్మిన్ అంజన్ ప్రకాశ్, సిఎస్ఆర్ మేనేజర్ గోపాల్‌రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నకుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమం.. కూటమి ప్రభుత్వ ధ్యేయం. : ఎంపీ బైరెడ్డి శబరి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరుమండల పరిధిలోని దేవనూరు గ్రామంలో సుపరిపాలన లో మొదటి అడుగు లో భాగంగా ఎంపీ బైరెడ్డి శబరి శనివారం పర్యటించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని,దర్గా పీర్లసవిడి దర్శించుకున్నారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ సంవత్సరం పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఒకేసారి 4000 పెన్షన్ పెంచి పేద ప్రజలకు చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడు అయ్యాడు అని ఎంపీ శబరి అన్నారు ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇంటింటికిసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తూనామని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర



దేవనూరులో ఇంటింటికి తిరుగుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

ప్రదేశ్ గా మారుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. అనంతరం డాక్టర్ కాకరవాడ వెంకట స్వామి మాట్లాడుతూరాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత బైరెడ్డి శబరి కల్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాకరవాడ వెంకటస్వామి,మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు పల్లె రఘునాథ్ రెడ్డి,వంగాల సీతా రామిరెడ్డి, కాతా అంకిరెడ్డి సర్పంచ్ హరిత ఎంపీటీసీపరిదాబి,కొఆప్షన్ సభ్యులు మౌలా, టిడిపినాయకులు చిన్న అయన్న సుంకి రెడ్డి, నమద్ వలి తూవ్వ అయప్ప రెడ్డి, కురువ గోకరీ, నాగేశ్వరరావుతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆసుపత్రి అభివృద్ధే నా ధ్యేయం

- కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందేలా చేయడం నా బాధ్యత
- వైరల్ రీసెర్చ్ డయాగ్నోస్టిక్ ట్యాబ్ స్థాపనకు భూమిపూజ
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధే నా ప్రధాన బాధ్యత అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం మెడికల్ కాలేజ్ ఆవరణలో వైరల్ రీసెర్చ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిఎల్ చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజీలు అత్యంత ప్రాముఖ్యత కలిగినవని ఈ మెడికల్ కళాశాల నందు వైద్య విద్యార్థులుగా చేరి ఎంతో గొప్ప వైద్యులుగా పేరు తెచ్చుకున్న వారు ఎందరో ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పించే చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే వైరాలజీ ల్యాబ్‌లో అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్ర నిర్మాణానికి భూమి పూజ చేయడం మొదటి మెట్టుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనాన్ని ఏపి మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కొత్తగా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భవనాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భవనం మూడు మాసాల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలోని పెద్ద ఆసుపత్రి, మెడికల్ కాలేజీకి కావాల్సిన అవసరాలను ఎప్పటికప్పుడు సిఎంకి తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి



భూమి పూజ చేస్తున్న మంత్రి టీజీ భరత్

కృషి చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజుల ముందు 120స్లైస్ సిటీ స్కానింగ్ ప్రారంభించామని పిపిపి పద్దతిలో సేవలందిస్తున్న స్కానిగ్ విభాగానికి నెలకు దాదాపు రూ.30లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను రద్దు చేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని ఆయన సూచించారు. విఆర్‌డిఎల్ అధికారిణి డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరిలో డెంగ్యూ, మలేరియా కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకుగాను ప్రత్యేక భవనం ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.60లక్షలు వినియోగించి మూడు నెలల్లో పూర్తి చేసే చర్యలు చేపడుతున్నామని ఈ పనులు వేగవంతంగా జరగడానికి సహకరించిన మంత్రి టీజీ భరత్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెండెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, వైరాలజీ డిపార్ట్‌మెంట్ డా. రేణుక, సంబంధిత వైద్యులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి ఆలయంలో ఘనంగా స్వాతి వేడుకలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం తెలుగుపేటలోని శ్రీ గణ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం పర్వదినం పురస్కరించుకుని స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి మహానైవేద్యం, మహా మంగళహారతులు ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రమని అన్నారు. ఈరోజున స్వామి వారికి ఘనంగా పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన బి.సి ఇందిరమ్మ



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్టుతో స్నేహం మొక్కలు నాటే కార్యక్రమం శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మొక్కలు నాటిన తరువాత వాటిని సంరక్షించే బాధ్యత అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందేనని వారన్నారు. మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందుకే నేడు బనగానపల్లె పండుగ వాతావరణం నెలకొందన్నారు. మొక్కలు నాటి మన పిల్లల వలే సంరక్షిస్తే అనేక జంతువులను సంరక్షించవచ్చని మరియు మన భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆక్సీజన్‌తో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.

# భూగోళ శాస్త్ర పరిశోధక బి.అప్పన్న బెస్తకు డాక్టరేట్ ప్రధానం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం భూగోళ శాస్త్ర పరిశోధక విద్యార్థి బి. అప్పన్నకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల విభాగపు నియంత్రణ అధికారి బి రాజ మాణిక్యం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లా తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో భూమి, నీటి వనరుల అభివృద్ధికి రిమోట్ సెన్సింగ్ జీఐఎస్ సాంకేతికతల ఉపయోగంతో సమగ్ర ప్రణాళిక రూపొందింపు అనే అంశంపై పరిశోధన డాక్టర్ వై సుజాత పర్యవేక్షణలో అప్పన్న తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతకు గాను గోల్డ్‌మెడల్, అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డు అందుకున్నారు. అంతేకాకుండ పిహెచ్‌డి పూర్తి చేయుటకు గాను భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)- డిఎస్‌టీ-ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌ను పొందారని ఈ సందర్భంగా అప్పన్నను కొనియాడారు.



డాక్టరేట్ డిగ్రీ పొందిన అప్పన్న

# లాల్ స్వామికి పాత హోల్ చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల



మాజీ ఎమ్మెల్యే గంగులను సన్మానిస్తున్న కమిటీ అధ్యక్షులు ముల్లా షబ్బీర్ అహ్మద్

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమరిలోని చిన్న మక్కానం వీధిలో వెలసిన హజరత్ లాలు స్వామి ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి శనివారం ప్రత్యేక ఫాతిహాల్ చేశారు. ఈ సందర్భంగా లాల్ స్వామి కమిటీ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త, చక్రం సంస్థల అధినేత, కమిటీ అధ్యక్షులుముల్లా షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు ముల్లా ఇబ్రహీం, కోశాధికారి మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, ముల్లా ఖాదర్బాషా, ముల్లా షఫీ షంషీర్ మాజీ ఎమ్మెల్యే గంగులను ఆలయ మర్యాదతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలు వేసుకుని అభివృద్ధి చెందాలని ఆల్ స్వామికి ఫాతిహాల్ చేశారు. పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల్ మండలాధ్యక్షుడు వీరభద్రుడు, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సుహేల్, శేషు రమేష్ ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసులు, చిన్న బికారి, పెద్ద రాముడు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు

- సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- టీడీపీ నాయకులకు ఘన స్వాగతం...



టీడీపీ ఇంచార్జీని సన్మానిస్తున్న నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని బూదురు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన గ్రామ దేవత లక్ష్మమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు బాణసంచ పేలుస్తూ, మేళతాళాలు, డ్రమ్స్‌తో ఘన స్వాగతం పలికారు. టీడీపీ ఇంచార్జీని శాలువలు కప్పి గజమాలతో సన్మానించారు. బూదూరు గ్రామంలో ఇంటింటికెళ్ళి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో దురదృష్ట పాలన కొనసాగించారని విమర్శించారు. రాష్ట్రాన్నే సార్వనాశనం చేసిన ఘనత గత పాలకులదేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు లేవని, వేయించాలంటూ టీడీపీ ఇంచార్జీకి విన్నవించారు. రోడ్డు ఖచ్చితంగా వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, చంద్ర, సొసైటీ డైరెక్టర్లు, డీసీ తిమ్మప్ప, చాపల నాగేష్, మాలపల్లి, లక్ష్మన్న, టౌన్ ఇంచార్జీ నాగరాజు, లింగప్ప, గోపాల్, వీరారెడ్డి, సర్పంచ్ నాగరాజు, అబ్రహాం, గొల్ల లక్ష్మీకాంత్, మోజేస్, దాసు, హోసన్న, రోగప్ప, ఈరన్న, దయాకర్, రాముడు, మంగలి లక్ష్మీకాంత్, సుగూరు ఇజ్రాయిల్, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయంలో శనివారం బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు, నిరుపేద రోగులకు అండగా ఉండేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అవసరమున రోగులకు విడుదల చేస్తూ ఆ కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే నంద్యాల జిల్లా పరిధిలోని బాచుపల్లె గ్రామానికి చెందిన ముత్యాలపాటి మహ్మద్‌హుసేన్‌కు రూ.81,311ల చెక్కును, నంద్యాల ఎస్‌బీఐ కాలనీకి చెందిన అనకాల సుజాతకు రూ.31,278, నంద్యాల జగజ్జననీ నగర్‌కు చెందిన చాకలి లక్ష్మిదేవికి రూ.45 వేలు, నంద్యాల ముల్లాన్‌పేటకు చెందిన ముళ్ళ అస్మాకు రూ.20 వేలు, నంద్యాల మండలం అయ్యలూరుకు చెందిన సయ్యద్ నజీయాసుల్లానాకు రూ.35 వేల చెక్కులు ఎంపీ శబరి పంపిణీ చేశారు.

# బదిలీల పర్వం..
# సచివాలయానికి తాళం..



సచివాలయానికి తాళం వేసిన దృశ్యం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** సచివాలయ ఉధ్యోగులకు బదిలీలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు సిబ్బంది కర్నూలుకు వెళ్లడంతో శనివారం దేవనకొండ సచివాలయానికి తాళం వేయడం జరిగింది. ఆయా పనుల నిమిత్తం పలువురు లబ్దిదారులు తమ పత్రాలతో సచివాలయానికి వచ్చి మధ్యాహ్నం ఒంటి గంట దాకా వేచి చూశారు. మేజర్ పంచాయతీ గ్రామం కావడంతో నిత్యం లబ్దిదారులు వస్తున్న పరిస్థితులలో ఇక్కడ ఏ ఒక్క అధికారి కూడా లేకపోవడమేంటని ఇక్కడ తమకు సరైన సమాధానం చెప్పే దిక్కే లేదని పలువురు లబ్దిదారులు మండి పడుతున్నారు. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే మరి గ్రామాలలోని సచివాలయాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# వృద్ధురాలు అనుమానాస్పద మృతి



మృతి చెందిన వృద్ధురాలు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల ఫరిధిలోని పి కోటకొండ గ్రామానికి చెందిన బోయ పాడె చెన్నమ్మ (81) అనే వృద్ధురాలు కప్పట్రాళ్ల సమీపంలోని ఓ పెట్రోలు బంకు వెనుక ప్రాంతం లోని ఓ కుంటలో పడి మృతి చెందిన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు అక్కడ మృతి చెందినది కోటకొండ గ్రామానికి చెందిన పాడె హనుమంతు భార్య చెన్నమ్మగా గ్రామస్తులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటణాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# ఇంటింటి చెత్త సేకరణతోనే గ్రామాల పరిశుభ్రత



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయడంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాల్వ గ్రామంలో జరుగుతున్న ఇంటింటికి చెత్త సేకరణ, శానిటేషన్, ప్రజల వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బాధ్యతగా పనిచేసే సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా జెసిబిద్దాలని తడి పొడి చెత్తను ఇంటి దగ్గరకు వెళ్లి కచ్చితంగా సేకరించాలని గ్రీన్ అంబాసిడర్స్ వారి బాధ్యతను నిర్వర్తించేలా మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించాలని అన్నారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, కాల్వ గ్రామ టిడిపి నాయకులు రజాక్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కంబగిరి స్వామికి స్వాతి నక్షత్ర పూజలు



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** సుద్ధమళ్ళ గ్రామంలో వెలసిన లక్ష్మి కంబగిరి స్వామివారికి స్వామి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు కమలేష్‌శర్మ తెలిపారు. స్వామివారికి సుప్రబాతసేవ, పంచామృతాభిషేకాలు, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించడం జరిగిందని అన్నారు. పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అలాగే ఆర్ జంబులదిన్నె గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పూజలు నిర్వహించి భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేసినట్లు అర్చకులు లక్ష్మణ స్వామి తెలిపారు.

# అనారోగ్యంతో
# జైలులో ఉన్న ఖైదీ మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కావలికి చెందిన పోతురాజు శాంతి కుమార్(59)అనే ఖైదీ అనారోగ్య కారణాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడు. వివరాలు ఇలా వున్నాయి. బంగారు ఇప్పిస్తామని మోసం చేసిన ముఠా సభ్యుల్లో ఒకడైన పోతురాజు శాంతి కుమార్‌ను గత నెల 30వ తేదీన త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా పోతురాజు శాంతికుమార్ తన ఆరోగ్యం బాగోలేదని జడ్జికి విన్నవించుకోవడంతో జడ్జి అతడికి చికిత్స చేయించాలని పోలీసులను ఆదేశించారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు పోలీసులు అరారోగ్యంతో ఉన్న పోతురాజు శాంతికుమార్‌ను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సదరన్ జైలులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. అయితే కోలుకోలేక శనివారం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# యూరియాను అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నారు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ. కల్లుకుంట. కంభళదిన్నె ముచ్చిగేరి. పెద్దకడుబూరు. బసలదోడ్డి. దొడ్డిమేకల. చిన్న తుంభళం తదితర గ్రామాల్లో ఫర్టిలైజేర్స షాపుడీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే యూరియాను అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నా వ్యవసాయా శాఖా అధికారులు ఏమాత్రము పట్టించుకోవడం లేదని పలువురు రైతులు తీవ్రంగా విమర్శ స్తున్నారు. అలాగే ఒకభస్తాయూరియాధర 267 లు ఉండగా అందుకు భిన్నంగా డీలర్లు ఒకబస్తాధర 300లకు పైగా విక్రయిస్తున్నారని రైతులు తెలుపుతున్నారు. అలాగే క్రిమిసంహారక మందులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని లేకపోతే తమదగ్గర యూరియా స్టాక్ లేదంటు రైతులను వెనుతిరుగు పంపుతున్నారని పలువురు రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎరువులు కొరతవల్ల చేసేదిమిలేక అదోని లేదా ఎమ్మిగనూరు వంటి పట్టణాలకు వెళ్లి అధిక వ్యవసాయ ప్రయాసలు కోర్చి ఎరువులను తెచ్చుకోని తమపంట పోలాలుకు చల్లుకోవడం జరిగిందన్నారు అలాగునే పెద్దకడుబూరు వ్యవసాయ సహకార పరపతి సంఘానికి 27 మెట్రిక్ టన్నుల ఎరువులు రావడం జరిగిందని అయితే సహకార సంఘం సిబ్బంది యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయాశాఖాధి కారులు స్పందించి యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నా ఫర్టిలైజేర్స షాపుడీలర్లు పై చర్యలు తీసుకోవాలని అలాగే రైతాంగానికి యూరియాకొరత ధరలేకుండా చూడాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

# విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు తొలగించాలి




సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** :విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లను తొలగించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పెద్దకడబూరులోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లను తొలగిస్తామని, పెంచినవిద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమిప్రభుత్వం మాట తప్పడం సిగ్గు చేటన్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పిన టీడీపీ నాయకులు ఇప్పుడు మద్దతు ఇవ్వడం ఏమిటనివారు ప్రశ్నించారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులు చెల్లించలేక రైతులు నానా అవస్థలు పడుతుంటే, మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారనివారు ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్లను తొలగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాఫర్ పటేల్ షేక్షావలి ఎ డోల హనుమంతు కడుబురప్ప మహమ్మదు బుడ్డన్న నాగన్న ముక్కన్నా తదితరులు పాల్గొన్నారు

# చర్చి 14వ వార్షికోత్సవం

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని శెట్టివీడు గ్రామపంచాయతీలో కవనేంట్ చర్చ్ ఆఫ్ ఇండియా 14వ వార్షికోత్సవం చర్చి ఫాదర్ ఉప్పలపాటి ప్రసన్న రావు అధ్యక్షతన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కవనేంట్ చర్చిలో ప్రేమ సంతోష సమాధానాలతో ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం ప్రేమ విందును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి ప్రభు కాంతయ్య, జయరాజు, శ్రీను సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేస్తున్న దృశ్యం

# తెదేపాను వీడిన మాజీ కౌన్సిలర్లు..!

(మొదటిపేజి తరువాయి..)

ఇందుకు గల కారణాలు ఏమిటి అని అధిష్టా నం దృష్టి సారించక పోవడంతో రాజీనామాల పర్వం జోరందుకుంది.. రానున్న రోజుల్లో మరో 40 మంది దాకా పార్టీని వీడిపోవాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.. దీనికి గల బలమైన కారణాలు ఎక్కడున్నాయి.. అనే ఆలోచన స్థానిక ప్రజాప్రతినిధి కూడా చేయడం లేదంటే పార్టీని విడిపోయేవారు పోనీ.. వచ్చేవారు వస్తుంటారు అన్న ధోరణి ఆయనలో కనిపిస్తుంది.. ఇటీవల ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్లో వార్డు కౌన్సిలర్ గా గెలిచి టిడిపి ఫ్లోర్ లీడర్ గా ఉన్నటువంటి విజిఆర్ దయాసాగర్ సైకిల్ దిగిపోయి కమలం చేత పట్టుకున్నారు.. ఇదే తరుణంలో నందవరం టిడిపి నాయకుడు 30 ఏళ్లుగా ఎమ్మెల్యే బి వి వెంట రాజకీయాల్లో కొనసాగాలని ఆకాంక్షను వీడి గురురాజ దేశాయి టిడిపి సభ్యత్వానికి దాదాపు 250 మందితో కలిసి రాజీనామా చేశారు.. ఇదే నెలలోనే మాజీ కౌన్సిలర్ మధుబాబు. లక్ష్మీదేవి. టిడిపి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పార్టీ విడుతున్నట్టు శనివారం ప్రకటించారు.. ఇప్పటికే పట్టణంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా సీనియర్ నాయకులను ఎమ్మిగనూర్ ఎమ్మెల్యేగా బివి గెలిచిన నాటినుండి పట్టించుకోవడంలేదని, పార్టీలో కొత్తగా వచ్చిన వారికే సముచిత స్థానాన్ని దక్కిస్తున్నారని, ప్రధాన ఆరోపణతో పార్టీని వీడుతున్నట్లు తెలుస్తుంది.. అయితే కొత్తగా వచ్చిన వరు బీవీ గెలుపుకు పెట్టుబడులు పెట్టామని చెప్పుకుంటూ పార్టీలో సీనియర్ నాయకులపై కల్లబొల్లి మాటలు చెప్పి పార్టీని వీడిపోయేలా చేస్తున్నారు అన్నది ప్రధాన వాదన..ఓ పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలు దేవుళ్ళు పార్టీ అని చెప్తుంటే, ఎమ్మిగనూరులో అందుకు భిన్నంగా టిడిపిలో వ్యవహారం నడుస్తుంది.. ఈ వ్యవహా రానికి కారకులు పెట్టుబడి దారులు అని ప్రధా న ఆరోపణలు ఉన్నాయి.. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే బీవీ గెలుపు కోసం పాటుపడిన వారిని అణిచివేస్తున్నారని పార్టీని వీడుతున్న వారు పేర్కొంటుండగా.. పార్టీలో ఉన్న నాయకులు మాత్రం గత ఎన్నికల్లో పార్టీలకు వత్తాసు పలికారు అన్న దూరం ఉంచడం జరిగిందని బాహాటంగా చెప్పుకుంటున్నారు.. ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీలో ప్రధాన నాయకుడు మాట్లాడాల్సిన మాటలు కంటే కింది స్థాయిలో నాయకులు ఏడాది కాలం నుండి ఒకరిని ఒకరు విమర్శించుకోవడం, పార్టీ వేడి వెళితే తమకేమీ నష్టం లేదని నాయకులు మైకులు పట్టుకుని మాట్లాడడం చూస్తుంటే ఎంఈఓ తెలుగుదేశంలో గాడిచెప్పిన రాజకీయాలు నడుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. రాజకీయాల్లో ప్రతి ఒక్కరి అవసరం నాయకులకు ఉంటుంది.. గెలుపు వరకు ఒక లెక్క, గెలిచిన తర్వాత మరో లెక్క అన్నట్లు వ్యవహారాల నడిపితే నష్టపోయేది ప్రధాన నాయకులే.. కింది స్థాయిలో సైతం అందరని సమన్వయ పరుస్తూలనాయకులు రాజకీయాలు చేస్తే ఆ నాయకు డికి.. రాజకీయ పార్టీలకు రానున్న మంచి భవిష్యత్తు ఉంటుందని రాజకీయ పండితులు హెచ్చరిస్తుంటారు.. నష్టపోయేది ఎవరన్నది కూడా ఆ నాయకులే తెలుసుకోవాల్సి ఉంటుం ది.. కొత్తనీరు వస్తే పాత నీరు పోతుందిలే అనుకుంటే రాజకీయాల్లో పొరపాటు దొరికినట్లే అన్న భావన కలుగుతుంది.. ఇప్పటివరకు పార్టీ వీడిన వారిని బుజ్జగించిన చర్యలు కూడా ఆ నాయకుడు చేపట్టకపోవడం గమనార్హం.. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి రాజకీయాలుఅంటే భిన్నంగా ఎమ్మిగనూరులో తనయుడు బివి జయ నాగేశ్వర్ రెడ్డి కొనసాగిస్తున్నాడన్న ధోరణి అయితే స్పష్టంగా కనిపిస్తుంది.. ఇకపైనైనా పార్టీ వీడే వారిని గుర్తించి ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు నాయకులు చేజారకుండా చూస్తారా లేదా అన్నది రాజకీయ విశ్లేషకులు గమనిస్తున్నారు.

# ఆలూరు టీడీపి బాధ్యతలు నుండి వీరభద్ర గౌడ్ తొలగింపు...



**ఆదోని మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బాధ్యతల నుంచి వీరభద్ర గౌడ్ ను తొలగించిన ట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ప్రకటించారు. శనివారం ఆలూరులో ఏడాది సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆలూరు టీడిపి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపి బస్తిపాటి నాగరాజు, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు పూల నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో ఎమ్మెల్సీ బీటీ. నాయుడుతో అధిష్టానం ప్రకటించిన విషయాన్ని చర్చించుకుని సమావేశంలో వీరభద్ర గౌడ్ ను తొలగిస్తున్న ట్లు ప్రకటించారు. అంతకుముందు సమావేశంలో ఇంచార్జ్ వీరభద్రగౌడ్ లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని జిల్లా నాయకులను వీరభద్ర గౌడ్ వర్గీయులు ప్రశ్నించారు. అయితే పార్టీ అధిష్టానం మేరకు తాము సమావేశం ఏర్పాటు చేశామని తెలపగా వీరభద్ర గౌడ్ వర్గీయులు తిక్కారెడ్డి డౌన్ డౌన్ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ లేకుండా సమావేశాలు ఎలా నిర్వహిస్తారు అంటూ గౌడు వర్గీయులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గౌడ్ వర్గీయులకు సర్ది చెప్పి సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఏపీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు విలేకరులతో మాట్లాడారు. ఏడాదిగా ఆలూరు నియోజకవర్గంలో గౌడు తొలగించాలంటూ అనేకసార్లు వ్యతిరేక వర్గీయులు అధిష్టానం దృష్టికి తీసుకు వచ్చారన్నారు. నియోజకవర్గం లో వర్గ విభేదాలను తొలగించడమే కాకుండా కార్యకర్తలను సమన్వయం చేసేందుకు అధిష్టానం త్రిసభ్య కమిటీని నియమించింది అన్నారు. కొత్త ఇంచార్జ్ ను ప్రకటించేంత వరకు త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలోని పార్టీ కార్యక్రమాలు కొనసాగుతాయ న్నారు. అయితే వీరభద్ర గౌడ్ వర్గీయులకు ఊహించని పరిణామం చోటు చేసుకుంది. తాము గౌడ్ ను ఆహ్వానించాలని నిరసన చేస్తే వీరభద్ర గౌడ్ ను ఇంచార్జ్ పదవి నుండి తొలగించడం అన్యాయమని అన్నారు. అయితే కొత్తగా ఇంచార్జ్ భాధ్యతలు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ లేక వైకుంఠం జ్యోతిలలో ఎవరికో ఒకరికి రావచ్చుని కార్యకర్తలు చర్చించుకుంటారు. కానీ వీరు కాకున్నా బిసి వర్గాలలో ఎవరైనా మంచి నాయకుడు ఉంటే వారికి కూడా అవకాశం దక్కవచ్చుని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఆలూరు టీడీపీ లో వర్గ విభేదాలకు కొంత వరకు అధిష్టానం ఫుల్ స్టాప్ పెట్టినట్లు తెలుస్తుంది.

# పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయం

(మొదటిపేజి తరువాయి..)

మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి అవసరమైన ఆధునీకరణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుతీసుకెళ్తున్నా మన్నారు. తొలి సమావేశంలో పి4 అమలు ప్రధాన సమస్యల పరిష్కారం అనేక అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తామని, రాష్ట్రంలో ఆగస్టు 15నాటికి 45లక్షల బంగారు కుటుంబాలు, లక్షమంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పి4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని ఇది సంక్షేమానికి అదనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీలా ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, అన్ని శాఖల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై తీసుకున్న వ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి గోపాల్, సీఐటీయు మండల కార్యదర్శి గోపాల్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, దస్తగిరి, రవిచంద్రలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలంలో సీఐటీయు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ల వలన కార్మికులకు తీవ్రనష్టం జరుగుతుందని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, ప్రజా నాట్యమండలి నాయకులు రమేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, కాశీం, జయ, డివైఎఫ్ఐ నాయకులు ఆలిపిర, తదితరులు పాల్గొన్నారు., భవన నిర్మాణ సంఘం నాయకులు దుర్గ, మంజు, విఓఏ సంఘం నాయకులు బ్రహ్మయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే బనగానపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం - మంత్రి బి.సి



రాలీగా బయలుదేరిన దృశ్యం

(మొదటిపేజి తరువాయి..)

హరిత బనగానపల్లే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బనగానపల్లెలలో నేడు ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, భారీ నిర్మాణాలతో కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిందన్నారు. నేడు హరిత బనగానపల్లెగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ సతీమణి బి.సి ఇందిరమ్మ 30లక్షలతో సొంత నిధులు వెచ్చించి పూల మొక్కలు, మొక్కలు కుండీలను కొనుగోలు చేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తన అభిరుచికి అనుగుణంగా మంచి అరుదైన మొక్కల కోసం ప్రత్యేకంగా తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీల నుంచి ఈ మొక్కలు శీసుకురావడం జరిగిందన్నారు. రోడ్డు డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వైద్యశాలలు, విద్యాసంస్థలు వంటి ప్రదేశాలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు మేము నాటుతాం వాటిని సంరక్షించి చెట్లుగా పెంచే బాధ్యత బనగానపల్లె ప్రజలదేనన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థులు, యువత మరింత ఉత్సాహంతో పాల్గొన్నారని మంత్రి ఆకాంక్షించారు. బనగానపల్లెలో చెట్లను బ్రతికించుకుందాం పచ్చని బనగానపల్లెకు శ్రీకారం చుడదామన్న మంత్రి స్లోగన్‌కు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు, చప్పట్లతో బదులిచ్చారు. గతంలో ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమాన్ని ప్రారంభించి 80శాతం పూర్తి చేశామన్నారు. మిగిలిన 20శాతం పూర్తి చేయాలంటే వ్యాపారస్తులు పట్టణ ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని వారన్నారు. బనగానపల్లె ప్లాస్టిక్ నిర్మూలన చేసిన పోరాటంపై నేడు చాలాచోట్ల చర్చ జరుగుతుందన్నారు. నేడు నాటే ప్రతి మొక్క పెద్ద చెట్టుగా తీర్చిదిద్దుతే అవి భవిష్యత్తులో మహావృక్షాలుగా మారి ఎందరికో ఆశ్రయాన్నిస్తాయని అన్నారు. గతంలో అశోకుడు చెట్టు నాటిన విషయాన్ని ఈనాటికి చెప్పుకుంటున్నామని అలాగే నేడు మనం నాటిన చెట్లను భవిష్యత్తు గొప్ప జ్ఞాపికగా మిగిలిపోతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్ల వద్ద కూడా చెట్లను నాటి సంరక్షించాలని హితవు పలికారు. ఎవరికైనా మొక్కలు అవసరమైతే తమ ఇంటి వద్దకు వచ్చి తీసుకెళ్లవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# సంపద సృష్టితో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి

(మొదటిపేజి తరువాయి..)

కొత్తపల్లెకు విచ్చేసిన మంత్రి, ఎంపీ, రాష్ట్ర పరిశీలకులకు గ్రామస్తులు స్వాగతం పలికారు. శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ. 15వేలు మంజూరు చేశారని తెలిపారు. రూ. 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4వేలు చేశారన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని సీఎం సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం కొనసాగిందన్నారు. మరో 50ఏళ్ళు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.

# వైద్య సమస్యలు తీర్చిన ప్రభుత్వం

(మొదటిపేజి తరువాయి..)

గతంలో రూ. 40వేల నుండి రూ. 50వేల వరకు ఉండే రిజిస్ట్రేషన్‌ను ప్రస్తుతం 75ఏళ్లు పైబడి ఉన్నవారికి రూ. 6వేలకు, 75ఏళ్లలోపు ఉన్నవారికి రూ. 8వేలకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందన్నారు. ఐదేళ్ల కాలం కంటే మూడు నెలల ముందుగా కూడా రెన్యువల్ చేసుకోవచ్చుని బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు ఆన్‌లైన్‌లోనే రెన్యువల్ చేసుకోవచ్చుని తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ చాలామంది వైద్యులు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోకుండ ప్రాక్టీసులో ఉండడం వలన వారి వైద్య వృత్తికి ఇబ్బందులు కలుగుతాయని ప్రస్తుతం విజయవాడకు వెళ్లకుండ కర్నూలులోనే రెన్యువల్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉన్నందున వైద్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మలు వైద్యులకు ఈ విధమైన మంచి అవకాశం కల్పించిన ఏపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా శ్రీహరిరావు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారి గరుడోత్సవం..





అహెూబిలంలో నిర్వహించిన స్వాతి మరియు గరుడోత్సవం దృశ్యాలు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో శనివారం ఏకాదశి,స్వాతి నక్షత్రం పర్వదినం సందర్భంగా శ్రీవారి గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని విశేష స్వర్ణాభరణాల తో గరుడ వాహనంపై అలంకరించి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ గ్రామ మాడవీధులలో కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలం ఆధ్వర్యంలో జరిగాయి.

# పచ్చదనంతోనే మన భవిష్యత్తు – కలెక్టర్ రాజకుమారి



మంత్రి బి.సి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి మొక్కను అందజేస్తున్న జిల్లా కలెక్టర్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా హాజరై మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పృదనంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరికీ భవిష్యత్తు ఉంటుందన్నారు. బనగానపల్లె పట్టణలలో ఇంత పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. పట్టణంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఇందిరమ్మ దంపతుల ఆధ్వర్యంలో చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు. అనంతరం రాష్ట్ర మంత్రి వర్యులకు ఆమె పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి తీపిజ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, సంతోష సుసంపన్న రాష్ట్రంలో చూడాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన అన్నారు. మన గ్రామం మన నుంచి మార్పు మొదలేతేనే ఇటువంటి సమాజిక కార్యక్రమాలు విజయవంతం అవుతాయని వీటితో ప్రజలు భాగస్వాములు లేకుండా ఏ కార్యక్రమము విజయవంతం చేయలేమని పిలుపునిచ్చారు. గతంలో ప్లాస్టిక్ రహిత నినాదంతో ముందుకెళ్లి విజయవంతం చేశారన్నారు. మంచి నీరు గాలి ఆరోగ్య వాతావరణం కోసం బనగానపల్లె ప్రజలు ప్లాస్టిక్‌ను పూర్తిగా వదిలేయడం చాలా సంతోషర విషయమన్నారు. అయితే దానిని నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. నేను నాటిన మొక్కలను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత విద్యార్థినీ విద్యార్థులదేనన్నారు. ఇంతటి మహోన్న కార్యక్రమంలో తాను కూడా భాగస్వామి కావడం సంతోషం అనిపించిన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే కోట్ల





ఏడాదిపాలనలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకోట్ల, సుజాత

**బేతంచర్ల మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,ఏడాది పాలనలో కూటమి పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బుగ్గానపల్లె,బుగానపల్లె తాండ ,సిమెంట్ నగర్ గ్రామాలలో పర్యటించారు. ఎమ్మెల్యే కోట్లతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.సూపర్ సిక్స్ పథకాలను దశల వారిగా తప్పక అమలు చేస్తామని,ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ అమలు చేస్తామని అన్నారు. అనంతరం సిమెంట్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ బేతంచర్ల మండలానికి త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యాజమాన్యంతో చర్చించి పున:ప్రారంభించమన్నారు. అలాగే మండలానికి జల జీవన్ మిషన్ పథకం అమృత 2.0 ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రోడ్ల అభివృద్ధి కొరకు రూ. 200 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.అనంతరం బేతంచర్ల పట్టణంలోని సామజిక ఆరోగ్య కేంద్రను తనిఖీ చేశారు.కాన్పుల వార్డులోని గర్భిణి లు, బాలింతల వార్డుకు వెళ్లి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకుసూచించారు. కార్యక్రమంలోనాయకులు ఎల్లనాగయ్య,బుగ్గన ప్రసన్న లక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులుసతీష్,శ్రీధర్, సుమంత్,చంద్ర,బాలాజీచిన్నరాముడు,వాసు,సుభాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో జరిగిన అక్రమాలకు మాకు సంబంధం లేదు : మాజీ ఛైర్మెన్ బాలరాజు





మాట్లాడుతున్న మాజీ ఛైర్మెన్ బాలరాజు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు అర్బన్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో జరిగిన అక్రమాలకు గత పాలక మండలికి సంబంధం లేదని మాజీ చైర్మన్ బాలరాజు స్పష్టం చేశారు. శనివారం కర్నూలు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అర్బన కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో అక్రమాలు జరిగాయని వీటికి పాలక మండలికి సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయని అవి అవాస్తవమని తెలిపారు. ఈ అక్రమాలపై విచారణ చేయాలని కోరినదే పాలక మండలి సభ్యులని బాలరాజు తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి గతంలో ఐదు మందితో 21ఎంక్వైరీ చేశారని అవి సరిపోక మరోసారి 51మందిని ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. ఈ ఎంక్వైరీలో పాలకమండలి అవినీతికి పాల్పడినట్లు ఎక్కడా చెప్పలేదన్నారు. రూ. 2కోట్ల42లక్షల అవినీతికి అర్బన్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సిఈఓ, క్యాషియర్ పాల్పడినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. గతంలోనే బ్యాంకు సిఈఓ రూ.18లక్షలు జమ చేశారన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని బాలరాజు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మగ్బుల్,నాగరాజు, జావీద్ పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపు.. రాజకీయ స్వార్థమే..

**ఏపిమీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు**



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వైకాపా నాయకులు,

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ మండల ప్రజలకు, ఇతర మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నటువంటి డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించడం కేవలం కూటమి నాయకుల రాజకీయ స్వార్థం కోసమేనని ఏపిమీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు ఆరోపించారు. డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించకూడదంటూ వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన రిలే నిరాహార దీక్ష శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా రిలేనిరాహర దీక్షను ఉద్దేశించి ఎం.శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పట్టణంలోని షాధిఖాన సమీపంలో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం కొరకు నూతన భవనాన్ని నిర్మించారని, అయితే అధికారంలో ఉన్న కూటమి నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం, వారి భూముల ధరలకు రెట్టింపు ఆధాయం రావడం కోసం, కేవలం వారి స్వలాభం కొరకు పట్టణానికి దూరంగా, ఎటువంటి భద్రతలేని ప్రాంతానికి డోన్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించచడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఎద్దుల రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు పోస్టు ప్ర సాద్, నంద్యాల జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు టి.రామ చంద్రుడు, గజేంద్రరెడ్డి, రాష్ట్ర మున్సిపల్ విభాగం జాయింట్ సెక్రటరీ జాకీర్‌హు స్సేన్, వైకాపా మండల అధ్యక్షులు సోమేష్‌యాదవ్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు దొరపల్లి చిరంజీవి, గుమ్మకొండ లక్ష్మిరెడ్డి, మేడా రఘు, ధారా ప్రతాప్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, బుగ్గన అభిమానులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 838 కేసుల పరిష్కారం

లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం





**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 838 కేసులు పరిష్కరించినట్లు అదనపు జిల్లా జడ్జి రాజేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు ఆవరణములో రెండు బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆళ్లగడ్డ సీనియర్ కోర్టు, జూనియర్ కోర్టులకు సంబంధించి సీనియర్ సివిల్ జడ్జి శైలజ ఆధ్వర్యంలో ఒక బెంచ్ ని ఏర్పాటు చేశామన్నారు. మొత్తం కేసులలో ఎంవిఓపి - 4, ఈపి -2, సివిల్ -9, ఎంసి–2, ఐపిసి సిసి -92, ఎక్సైజ్–16, ఎస్టిసి–653, అడ్మిషన్–52, బ్యాంకు పిఎల్సి ( ఎస్బిఐ)–8 మొత్తం 838 కేసులు పరిష్కరించి 61,16,539 రూపాయల అవార్డులను ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి శివప్రసాదరావు, బెంచి మెంబర్ డిసి విజయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

**మంత్రాలయం రూరల్,మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకొంది. ఎస్. ఐ విజయ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాధవరం గ్రామానికి చెందిన బోయ లక్ష్మీకి అనారోగ్య సమస్యలు అధికంగా ఉండడంతో జీవితంపై విరకత్తి చెంది ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆమె తండ్రి భీమ రాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిజిటల్ అరెస్టు మోసంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**:– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డిజిటల్ అరెస్టు మోసంపై వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు వాట్సప్/స్కైప్‌ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఈ మోసాల్లో మోసగాళ్లు పోలీసు అధికారుల పేరుతో కాల్ చేస్తూ మీ పేరు మీద నేరం జరిగిందని లేదా అంతర్జాతీయ చీటింగ్, డ్రగ్స్, మణీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని బెదిరింపులకు పాల్పడుతూ వారు వీడియో కాల్స్ ద్వారా పోలీసు యూనిఫాం ధరించి మాట్లాడుతారని, ఫేక్ బ్యాడ్జిలు చూపిస్తారాన్నరు. అటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల నివేదిక కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.